


# DEPARTMENT OF TELUGU ACTIVITES 2020-2021

## OCTOBER 2021

### 1.తెలుగు విభాగ సమావేశం

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి )పాలకొల్లు ,తెలుగు విభాగం ఆధ్వర్యవం లో 18-10-2021 తేదీన తెలుగు విభాగ సమావేశం నిర్వహించబడింది .ఈ కార్యక్రమానికి తెలుగు శాఖాధిపతి డా బి సుబ్బలక్ష్మి అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి శ్రీనివాసరావు మరియు తెలుగు అధ్యాపకులు డా బూసి వెంకటస్వామి ,విద్యార్థి విభాగం నుండి యస్ మంగతాయారు ( II బి ఏ ఫంక్షనల్ తెలుగు ) పాల్గొన్నారు .

**ఈ సమావేశం లో ప్రతిపాదించబడ్డ తీర్మానాలు**

1 .సిలబస్ ను మిడ్ ఎగ్జామ్స్ కు పూర్తి చేయుట

2 .విద్యార్థుల డ్రాపౌట్స్ కు కారణాలు తెలుసుకొని వారిని కళాశాలకు రప్పించుట .

3.మిడ్ ఎగ్జామ్స్ కి ప్రశ్నపత్రం తయారు చేయుట

4 .కొత్తగా డిగ్రీ లో చేరే విద్యార్థులకు విభాగం నుండి సూచనలు సలహాలు అందించుట

5 .నూతన సిలబస్ ప్రకారం మెటీరియల్ తయారు చేయుట

6 .విద్యార్థులను సాంస్కృతిక మరియు సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సాహనందించుట.

7 .డిగ్రీ మొదటి సంవత్సరం లో విద్యార్థులు ఎక్కవ చేరేలా చూడటం .వారికీ తెలుగు భాష పట్ల తెలుగు సాహిత్యాలపట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సాహానందించుట.



తెలుగు విభాగ సమావేశం లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి శ్రీనివాసరావు  మరియు తెలుగు విభాగాధిపతి డా బి సుబ్బలక్ష్మి , తెలుగు అధ్యాపకులు డా బూసి వెంకటస్వామి ,విద్యార్థి యస్ మంగతాయారు II బి ఏ

## 2. వాల్మీకి జయంతి  (20-10-2021)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 20  -10 -2021 తేదీన   వాల్మీకి జయంతి ని జరుపుటకు నిర్ణయించబడినందున కమిషనర్ అఫ్  కాలేజియేట్ ఎడ్యుకేషన్ (ఆంధ్ర ప్రదేశ్ ) వారు అన్ని కళాశాలల్లో వాల్మీకి జయంతి నిర్వహించామని ఇచ్చిన ఆదేశాలను అనుసరించి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి )పాలకొల్లు ,తెలుగు విభాగం ఆధ్వర్యవం లో 20  -10 -2021 తేదీన వాల్మీకి జయంతి ని నిర్వహించటం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్  శ్రీ జి శ్రీనివాసరావు గారు పాల్గొని విద్యార్థులు వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని తమ ప్రవర్తన మార్చుకోవాలని వాల్మీకి నేటి యువతకు ఆదర్శ

ప్రాయంగా నిలిచారని కొనియాడారు.ఆత్మీయ అతిధిగా విచ్చేసిన తెలుగు విభాగం శాఖాధిపతి డా బి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ వాల్మీకి ఒక దొంగా తన జీవితాన్ని ప్రారంభించినా కాలక్రమం లో పరిస్థితుల ప్రభావంతో గొప్పవ్యక్తిగా ఎదిగారని అటువంటి ఆదర్శనీయుల జీవితాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తరాలు మారినా తరగని వారసత్వ సంపదగా వాల్మీకి రామాయణాన్ని అందించి భారతదేశానికి ఎనలేని కీర్తిని అందించారని తెలియజేసారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు అధ్యాపకులు డా బూసి వెంకటస్వామి మాట్లాడుతూ వాల్మీకి ని రాష్ట్ర ప్రభుత్వం జ్ఞాపకం చేసుకొని వారికీ సముచిత స్థానం ఇచ్చి జయంతి ని అధికారకంగా ప్రకటించటం చాలా ఆనందంగా ఉందని వాల్మీకి లాంటి మహనీయుడు అందించిన రామాయణం అందులోని పాత్రలు మనజీవితాలను ప్రతిభింబించే విధంగా తీర్చిదిద్దారని రాముడు లాంటి పాత్ర ద్వారా తల్లిదండ్రులను ఎలా గౌరవించాలో అదే విధంగా అన్నదమ్ముల మధ్య ఎటువంటి ఆప్యాయతానురాగాలు ఉండాలో ,భార్యను ఏ విధానంగా చూసుకోవాలో ఇత్యాది విషయాలన్నీ నర్మగర్భంగా వాల్మీకి రచనల్లో ఎలా వెల్లడి చేసారో తెలియజేసారు.విద్యారుల స్పందనతో కార్యక్రమం ముగిసింది .

## వాల్మీకి జయంతి వేడుకలు







## 3.క్విజ్ (ప్రహేళిక ) ——21-10-2021

నెహ్రు యువ కేంద్రం (న్యూఢిల్లీ ) వారి ఆదేశాలను అనుసరించి డిగ్రీ విద్యార్ధిని విద్యార్థులకు క్విజ్ (ప్రహేళిక ) ను తెలుగు విభాగం ఆధ్వర్యవం లో 21 -10 -2021 తేదీన ఏర్పాటు చేయబడింది. ఈ క్విజ్ లో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు .క్విజ్ మాస్టర్ గా తెలుగు శాఖాధిపతి డా బి సుబ్బలక్ష్మి వ్యవహరించగా సమన్వయకర్తగా నెహ్రు యువ

కేంద్రం నుండి కుమారి ప్రసన్న వ్యవహరించారు . 1857 నుండి 1951 వరకు భారతదేశం లో జరిగిన స్వాతంత్ర సంగ్రామం యొక్క వివిధ ఘట్టాలపై క్విజ్ నిర్వహించబడింది .అనంతరం ముగ్గురు విద్యార్థులను కళాశాల తరుపున విజేతలుగా ప్రకటించటమైంది.ప్రథమ స్థానం షేక్ యాష్మీన్ (I B Sc (BZC) Roll No 13 ,ద్వితీయ స్థానం సిరినావుల మెర్సీ (I B Sc (BZC) Roll No 14 .తృతీయ స్థానం జి మణికంఠరాజు (I B Com –Gen EM) Roll No 19 పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి శ్రీనివాసరావు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేసారు .

క్విజ్ (ప్రహేళిక ) లో పాల్గొన్న విద్యార్థినీ ,విద్యార్థులు







ప్రథమ స్థానం షేక్ యాష్మీన్ ,ద్వితీయ స్థానం సిరినావుల మెర్సీ ,తృతీయ స్థానం జి మణికంఠరాజు

31-10-2021 నూతన ప్రిన్సిపాల్ గారికి అభినందలు తెలుపుతున్న అధ్యాపకులు

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి )పాలకొల్లు ,నూతన ప్రిన్సిపాల్ గా 31-10-2021 తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన **డా టి రాజరాజేశ్వరి** గారిని మర్యాద పూర్వకంగా కలసి అభినందలు తెలిపి పుష్ప గుచ్ఛం తో సత్కరిస్తున్న తెలుగు శాఖాధిపతి మరియు తోటి అధ్యాపకులు



